


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



మంగళవారం 30 సెప్టెంబర్ 2025 7 పేజీలు


### ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురం..

# పోయిరావమ్మా గౌరమ్మ...





**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో గత తొమ్మిది రోజులుగా బతుకమ్మ సంబరాల వేడుకలలో పాల్గొన్న ఆడపడుచులు సోమవారం రెట్టింపు ఉత్సాహంతో ఆటలాడి బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు. చివరి రోజున సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. నిజామాబాద్ కామారెడ్డి జిల్లా కేంద్రాలలో పాటు ఎల్లారెడ్డి బాన్సువాడ జుక్కల్ పట్టణాల్లో పాటు గ్రామాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. (వివరాలు లోపలి పేజీల్లో)











# స్థానిక పోరుకు మోగిన నగారా

- స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఈసీ.
- అక్టోబర్ 9న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్.
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.
- మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు.
- 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు.
- అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.
- అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు.
- పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలు.
- నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు.

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వివరాలను వెల్లడించారు. రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. 2లో

### ఎడపల్లిలో కలెక్టర్

# ఆకస్మిక తనిఖీలు

- ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల సందర్శన
- ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి దరఖాస్తులపై సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎడపల్లి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం (మిగతా 2లో)



సూర్య
www.suryaa.com



# డోంట్ స్కిప్ హార్ట్ బిట్ నినాదంతో ముందుకు వెళ్దాం

**- గుండె వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి**



**సూర్య ఇందూర్**
గుండెను కాపాడుకుందాం హాయిగా జీవిద్దాం అని,డోంట్ స్కిప్ హార్ట్ బిట్ నినాదంతో ముందుకు వెళ్దాం అంటూ సిగ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి ప్రజలకు సూచించారు.ఈ మేరకు సోమవారం హార్ట్ డే ను పురస్కరించుకొని సిగ్మా ఆస్పత్రి ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిగ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం 29 సెప్టెంబర్ న హార్ట్ డే ను నిర్వహించి ప్రజలకు ఒక మెసేజ్ ను ఇస్తారని ఈ సంవత్సరం డోంట్ స్కిప్ హార్ట్ బీట్ అనే నినాదంతో ప్రజలకు అవగాహన కలుపుతున్నామన్నారు. ప్రతి సంవత్సరం రోజురోజుకు పెరాలసిస్, రోడ్డు ప్రమాదాల వంటి ఘటనలలో ప్రాణాలు కోల్పోతుంటారు. అయితేగత కొన్ని సంవత్సరాల నుంచి చూస్తే 25 నుంచి 35 ఏళ్ల వయసు వారిలో గుండె జబ్బులు పెరిగి సడెన్ హార్ట్ ఎటాక్ లకు గురవుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. అందుకు పొగ తాగడం, మద్యం సేవించడం లాంటివి మానుకోవాలి. మాంసకృతులను అధిక మొత్తంలో తీసుకోకూడదు. గుండెకు సంబంధించిన రక్తనాళాలు బ్లాకు అయినప్పుడు ఆక్సిజన్ అందక పనితీరు మందగిస్తుంది.అప్పుడు గుండె ఒత్తిడికి గురై నొప్పి వస్తుంది. దీన్ని హార్ట్ ఎటాక్ అంటాం. ముందుగా హార్ట్ ప్రాబ్లం వచ్చిందంటే దాని లక్షణాలు సాధారణంగా ఛాతి మధ్య భాగంలో నొప్పి రావడం, మంట, చెమటలు పట్టడం భుజం నుంచి చెయ్యి వరకు నొప్పి వాపు వస్తుండడం ఉంటే వెంటనే గుండెపోటుగా అనుమానించి డాక్టర్ను సంప్రదించాలి అని తెలియజేశారు.కనీసం మూడు నెలలకు ఒకసారి డాక్టర్ను సంప్రదిస్తూ ఉండటంవల్ల ఈ సమస్య నుంచి బయటపడటం సులువవుతుంది అని తెలియజేశారు.

## హార్వెస్టర్ యజమానులకు రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
జిల్లాలోని హార్వెస్టర్ యజమానులకు సోమవారం రోజున జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయం నందు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రవాణా శాఖ అధికారి కే శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్లో వరి కోతలు ప్రారంభమవు తున్నందున హార్వెస్టర్ యజమానులు వ్యవసాయ శాఖ అధికారాలు సూచించిన ప్రాధాన్యత క్రమంలో వరి కోతలు చేపట్టాలని హార్వెస్టర్లు నిర్దేశిత ఆర్పీయంలో ఉంచి పొల్లు రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు మోటార్ వాహన తనిఖీ అధికారులు సహాయ మోటర్ వాహన తనిఖీ అధికారులు రవాణా శాఖ పోలీసులు హోంగార్డ్స్ హార్వెస్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్



**సూర్య- బిక్కనూర్**
బతుకమ్మ సంబరాలలో భాగంగా సోమవారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలు మద్ది చంద్రకాంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మను ఎత్తుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ ఉత్స వాలను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, ఈ సం దర్భంగా జిల్లా ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆయన సతీమణి రామేశ్వర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మద్ది శ్యామల, కుమారుడు రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు

## సొసైటీ మహాజన సభన లేక అధికార పార్టీ నాయకుల వర్గపోరా

**సూర్య,బీర్కూర్**



మండలంలో సోమవారం రోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ ను ఇంగురాములు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి విఠల్ జమా, ఖర్చులను సహకార సంఘ సభ్యులకు,రైతులకు చదివి వినిపించారు. గతంలో చేసినటువంటి తీర్మానాలను అమలుపరచారా లేదా అని రైతులు కార్యదర్శి విట్టల్ ను ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాబోవు ధాన్యం కోతల గురించి మరియు రైతుల గురించి చర్చించాల్సిన అంశాలను విస్మరించి అధికార పక్షంలో ఉన్న ఇరు వర్గాల నాయకులు నువ్వా నేనా అన్నట్టుగా గొడవకు దిగారు. ప్రాథమిక సహకార సంఘంలో సంధించినటువంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని రైతులు పట్టుపట్టారు. గతంలో కార్యదర్శి విట్టల్ ను బదిలీ చేయాలని తీర్మానం చేసినప్పటికీ బీర్కూరు సహకార సంఘాన్ని విడిచి పెట్టడం లేదని కొంతమంది నాయకులు అండదండలతో బదిలీ కాకుండా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారని రైతులు పాలకవర్గాన్ని ప్రశ్నించారు. రైతులు మాట్లాడుతూ అప్పు చెల్లించిన గాని పాత బకాయిలు చూపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని కార్యదర్శి వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు. రాబోవు రోజులలో వరి కోతలు ప్రారంభమవుతున్న సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కు తావు లేకుండా కాటాలు నిర్వహించాలని రైతులు అధ్యక్షుడికి మొరపెట్టుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు రఘు, బసవరాజ్, అవారి గంగారం, శశికాంత్,పాలక వర్గ సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

## ధర్మారం (బి) మాజీ సర్పంచ్ పిచ్చేశ్వర్ రావు ను పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



**సూర్య ఇందూర్**
డిచ్పల్లి మండలం ధర్మారం బి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈదర పిచేశ్వరావు వెన్నుముక విరగడంతో నిజామాబాద్ నగరంలోని మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మెడికేవర్ హాస్పిటల్ కి వెళ్లి మాజీ సర్పంచ్ ఈదర పిచ్చేశ్వరావును పరామర్శించడం జరిగింది. డాక్టర్లతో అతని ఆరోగ్యం గురించి తెలుసుకోవడం జరిగింది.పిచ్చేశ్వరరావు కు సంబంధించిన వెన్నుముక ఎక్స్ రే ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పరిశీలించిన తర్వాత సంబంధిత డాక్టర్లతో చర్చించడం జరిగింది.అవసరమైతే ఆపరేషన్ కు డాక్టర్లు అందరూ చర్చించి నిర్ణయం తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు విచ్చేస్వరరావు కుటుంబానికి అన్ని విధాలు అండగా ఉంటామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే తో ఎఎంసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, డిచ్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిపల్లి సాయి రెడ్డి,వాసు బాబు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గౌరమ్మ దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి



**సూర్య- బిక్కనూర్**
గౌరమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి చెప్పారు. సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా ఉత్సవాలలో తక్కల్ల పరివార సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు వివిధ రకాల పూలతో తయారుచేసిన బతుకమ్మలను ఒకచోట చేర్చి మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి, మహిళలు వాయినాలు పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జెట్ ఇన్ఫోసిస్ అవార్డు పొందిన సైన్స్ ఉపాధ్యాయుడు





**సూర్య- బిక్కనూర్**
మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తమ్మల రాజు జెట్ ఇన్ఫోసిస్ అవార్డును ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ సభ్యులు మాట్లాడు తూ ఉపాధ్యాయుడు తమ్మల రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ, ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దినందుకు జాతీయ స్థాయిలో అవార్డుతో పాటు నగదును అందజేసినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు తమ్మల రాజు మాట్లాడుతూ తోటి ఉపాధ్యాయుల సహకారంతో, విద్యార్థుల కృషితో తనకు అవార్డు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఆంటోనీ, ప్రతినిధులు పాల్గొన్నారు

## బిక్కనూరులో ఘనంగా పెద్ద బతుకమ్మ ఉత్సవాలు



**సూర్య- బిక్కనూర్**
బతుకమ్మ సంబరాలలో భాగంగా చివరి రోజు సోమవారం సద్దుల బతుకమ్మ ఉత్సవాలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పూలను కొనుగోలు చేసి రంగులను అద్ది బతుకమ్మలను అందంగా ముస్తాబు చేశారు. మహిళలు ఒకరికి పోటీగా మరొకరు బతుకమ్మలను తయారుచేసి ఎవరికి వారు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాదాలను పంచి పెట్టారు. బతుకమ్మల నిమజ్జనం కోసం చెరువుల ప్రాంతాలలో గ్రామపంచాయతీ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో మహిళలు సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

## కుక్క కాటుకు యాంటీ రేబిస్ టీకా వేయించుకోవాలి



**సూర్య మోపాల్**
కుక్క కాటు బాధితులు వెంటనే యాంటీ రేబిస్ టీకా వేయించుకోవాలని డీ ఎం ఎచ్ వో కార్యాలయం ఎపి డెమియాలాజిస్ట్ డాక్టర్ వెంకటేశ్ నాయక్ అన్నారు. జిల్లా c కేంద్రంలోని పశువైద్య శాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని నిర్వహించారు. పెంపుడు కుక్కలకు రేబిస్ శోకకుండా యజమానులు జాగ్రత్త వహించాలన్నారు. అవి కుక్కలతో తిరగకుండా నివారించిలన్నారు. టీకాలను ఎప్పటికప్పుడు ఇప్పించాలని సూసించారు. యజమానులు తీసుకొచ్చిన 45 పెంపుడు కుక్కలకు రేబిస్ రాకుండా టీకాలు వేశారు. కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాశాఖ సహాయ సంచాల కుడు డాక్టర్. నజీర్ అహమ్మద్ డాక్టర్ కైసర్ హమ్మద్, పశువైద్యాధికారి డాక్టర్. హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మోపాల్ మండల్ ముదక్ పల్లి ప్రాథమిక పశువైద్య కేంద్రంలో పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటి రేబిస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి సుశీల మాట్లాడుతూ. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురసక్కరించుకొని పెంపుడు కుక్కలను యాంటీ రేబిస్ టీకాలను వేస్తున్నట్లు పేర్కొన్నారు.

## దుర్గాదేవి మండపల వద్ద కుంకుమ పూజ అన్నప్రసాద కార్యక్రమాలు



**సూర్య వేల్పూర్**
వేల్పూర్ మండల కేంద్రంలోని అలాగే పోచంపల్లి పడగల్ తదితర గ్రామాలలోని దుర్గాదేవి మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. వేల్పూర్ బీసీ కాలనీలో, పడగల్ లో ఆరే క్షత్రియ మహిళా యూత్ ఆధ్వర్యంలో, పోచంపల్లి గ్రామంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమాలు చేశారు. అమ్మవారిని ప్రతిష్ట చేసి ఈరోజు ఎనిమిది రోజులు రావడంతో దుర్గాదేవిని ఎనిమిదవ రూపమైన మహాగౌరీమాతను రూపాంతరంగా పూజలను చేస్తారు.ఈరోజు స్వచ్ఛత శాంతి మరియు దైవిక కృపకు ప్రతిక గా కొలుస్తారు ఆమె భక్తులకు జ్ఞానం ప్రశాంతంగా వారి పాపాల నుండి విముక్తితో ఈరోజు ఆశీర్వదిస్తుంది అని పురోహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు, భవానీ మాత స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత



**సూర్య వేల్పూర్**
కోరుట్ల పట్టణం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని వేల్పూర్ ఎక్స్ రోడ్ వద్ద పట్టుకున్నట్లు వేల్పూర్ ఎస్సై సంజీవ్ తెలిపారు. ఇసుక తరలిస్తున్న లారీకి ఎలాంటి అనుమతులు లేవని అన్నారు. లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# చిన్ముద్ర సేవా ట్రస్ట్ తొలి జాతీయ, రాష్ట్ర కార్యవర్గ నియామక సమావేశం

**- 500 మంది అయ్యప్ప భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహణ**

**సూర్య బాన్సువాడ.**

అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ (ABA) ఆధ్వర్యంలో తొలి జాతీయ, రాష్ట్ర కార్యవర్గ నియామక సమావేశం అనంతపురంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నాలుగు రాష్ట్రాల నుండి 500 మంది అయ్యప్ప భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఈశ్వరయ్య పరివేక్షణలో నిర్వహించబ డింది. సమావేశంలో ట్రస్ట్ కార్యకలాపాలు, సేవా కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ విధానం పై సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించారు. ABA చిన్ముద్ర సేవా ట్రస్ట్ అయ్యప్ప సేవలో ముందుండే వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమాజ సేవలో చురుకుగా పాల్గొనే దిశగా కృషి చేస్తుందని ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలు, జిల్లాల



వారీగా కొత్త కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి భక్తుడు అయ్యప్ప సేవలో భాగస్వామ్యులుకావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర స్థాయి కమిటీలను నియమించారు. జాతీయ అధ్యక్షుడుగా అది నారాయణ, జాతీయ కార్యదర్శిగా, తీగుల్లా కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా ఇనుగుల యుగేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బండి రాంచందర్, జాతీయ ఎగ్జిక్యూటివ్ గా సీతలే రమేష్, తెలంగాణ జాయింట్ సెక్రటరీగా గుడికొండ సుభాష్, తెలంగాణ జోనల్ సెక్రటరీగా కొర్రి సుధాకర్ యాదవ్, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ గా ఇరుపరాజు ఎంపికచేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రముఖులు అది మోహన్ రెడ్డి, రుద్ర కోటేశ్వరరావు, సిరిసేటి రాజేష్ గౌడ్, కర్క సిద్దు, బ్యాళ్ల ఈశ్వరయ్య, డా. బాలు లెంకల, ఆనంత రావు, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు. అయ్యప్ప సేవలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టే దిశగా ABA చిన్ముద్ర సేవా ట్రస్ట్ ముందుకు సాగాలని సభ్యులు సంకల్పించారు.

# పంట కొనుగోలపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య వేల్పూర్**

రైతులు పండించడం పంటలను కొనుగోలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ వేల్పూర్ మండల అధ్యక్షులు బయల్దేరి నవీన్ ఎద్దేవా చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోయారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మక్కలు సోయా బీన్ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మరో 15 రోజులు గడిస్తే వరి కోతలు ప్రారంభమవు తాయని ఇప్పటికీ వరి కోత కొనుగోలు కేంద్రాల పాటకు సన్నాహాలు చేయాల్సిన ప్రభుత్వం పట్టినట్టుగా వ్యవహరి స్తుందని అన్నారు. గతంలో సన్న వడ్లకి 500 రూపాయల బోనస్ ఇస్తామని తెలిపిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రైతులకు అందజేయకపోవడం ఎంతవరకు సబబు అని అన్నారు. గతంలో పసుపు బోర్డు ఏర్పాటు కొరకు బిజెపి పార్టీని ఎద్దేవా చేసిన నాయకులు ఇప్పుడు పసుపు బోర్డు ప్రకటించాక ముఖం చాటేస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడైనా ప్రజల కొరకై పాటుపడుతుందని ఇది గమనించి ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేని చేతగాని నాయకులు అయ్యారని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నిజామాబాద్ జిల్లా కు యంపీ అరవింద్ పసుపు బోర్డును తీసుకువచ్చాడని ఎంతో



సంతోషపడ్డారని రైతులకల నెరవేరిందని అని అన్నారు. ఈ సమావేశంలో వేల్పూర్ మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్, బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మల్కన్న గారి మోహన్, జిల్లా కార్యదర్శి నోముల నర్సారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీధర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పేద్దుల నాగేష్, మండల ఉపాధ్యక్షుడు జిల్లా ప్రవీణ్ ,మాజీ వైస్ ఎంపీపీ బద్దం రాజారెడ్డి, కృష్ణారెడ్డి ,ఏలేటి మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,బసగంగాధర్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు నిలయ ంగా ఎన్నో సంవత్సరాల నుండి ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం మన సంప్రదాయంగా వస్తుందని, తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా రంగురంగుల పూలతో అలంకరించుకోవడంలో ప్రతి ఆడపడుచు ముందుంటారు. మహిళలకు ఇష్టమైన పండుగ అంటే బతుకమ్మ పండుగ అని అందంగా బతుకమ్మను తీరొక్క పూలతో అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ వలయంగా తిరుగుతూ చప్పట్లతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ ముందుకు సాగుతారు. అనంతరం స్థానిక దేవుని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి సద్దులను ఆరగించారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకుంటూ బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# పాపం పండుగ పూట... డ్యూటీ లోనే?

**సూర్య కామారెడ్డి టౌన్**




తెలంగాణలో చూడముచ్చటగా ఎంతో ఆడంబ రముగా ఆడపడు చులు అందరూ కలిసి ప్రతి సంవత్సరము బతుకమ్మ పండుగను అందరితో కలిసి మెలిసి ఆటపాట లతో ఎంతో సంబరంగా ఆడపడు చులు గడిపే ఈ పండుగ పూట డ్యూటీలో పనిచేస్తూ అందరికీ దూరంగా ఉండి విధి నిర్వహణ అనే ముఖ్య ంగా భావిస్తున్న మన మహిళా పోలీసులకు హ్యాట్సాఫ్, అధికారులు కనీసం ఆడపడుచులకు సెలవులు ఇస్తే బాగుండేది అని ప్రజలు ఆ నోట ఈ నోట అన్నారు, సుమారు పట్టణంలో 10 మంది మహిళా పోలీసులు డ్యూటీ లేని ఉన్నట్టు సమాచారం

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరా లను సోమవారం ఘనంగా జరుపుకు న్నారు. రంగురంగుల పువ్వులతో తయారుచేసిన బతుకమ్మలను గ్రామా ల్లో సాయంత్రం ఒక చోట చేర్చి బతుకమ్మల చుట్టూ మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలతో ఘనంగా జరుపుకున్నారు. అనం తరం బతుకమ్మలను బాజా భజంత్రీలతో తీసుకెళ్లి గ్రామాల సమీపంలో ఉన్న మంజీరా లో, చెరువులు, కుంటల్లో గంగమ్మ ఒడిలో నీటిలో వది లారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఏర్పాట్లను పర్యవేక్షించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారు. మాగి గ్రామంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయా గ్రామాల్లో గ్రామాల పెద్దలు బతుకమ్మ ఆటపాటలకు ఏర్పాట్లు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో మహిళలు, ఆడపడుచులు, ప్రజలు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.

# మార్కెట్లో పువ్వు లేక...! ఉన్నది కొన లేని పరిస్థితి...!

**సూర్య కామారెడ్డి టౌన్**



పట్టణంలో బతుకమ్మ సంబ రాలు ఈ సంవత్సరం అంతంత మాత్రమే అని చెప్పొచ్చు అతివృష్టి కారణంగా భారీ వర్షాల కారణంగా జిల్లాలో ప్రజలు కొంత ఇబ్బంది గురయ్యారని అదేవి ధంగా అడవి నుండి పువ్వులు కూడా బతుకమ్మ కావలసినటువంటివి మార్కెట్లో దొరకకపోవడం బయట , కొద్దిపాటి పువ్వులోను అధిక రేట్లకు అమ్మడంతో మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందికి గురయ్యారు, అదేవిధం గా కాగితపు బతుకమ్మలను కొనుగోలు చేసినటువంటి బతుకమ్మ మీదనే ఆధారపడి బతుకమ్మలు పేర్చి ఏదో విధంగా పండగను గడిపినామని ప్రజలు ఆడపడుచులు ఈ సంవత్సరం కొంతవరకు ఇబ్బందికరంగ ఉన్న ప్పటికిని ఎట్టకేలకు చిట్టచివరికి బతుకమ్మ సంబరాలు సోమవారం రోజున ముగిశాయి.

# చిన్నారులకు ఉచిత హెల్త్ క్యాంప్

**సూర్య రాజంపేట**



రాజంపేట్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా చిన్నారులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం చిన్నారుల కోసం ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు స్పెషలిస్ట్ డాక్టర్ శ్రావణ్ కుమార్, పీడియాట్రిషన్ ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారులకు వైద్యం అందించడం జరిగింది. చిన్నపిల్లలకు పరీక్షలు నిర్వహి ంచి అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆయుష్ డా. పద్మశ్రీ, సూపర్వైజర్ మొహమ్మద్ మంజూర్, ఫార్మసిస్ట్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ఎం జ్యోతి, కవిత, శ్రీలత, యాదమ్మ, చంద్రకళ, మంజుల, రజిత, నాగలక్ష్మి మరియు ఆశాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై మహేందర్ ను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

**సూర్య,బీర్కూర్**



ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి బీర్కూర్ ఎస్ఐ మహేందర్ ను స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి మెమొంటో అందచేశారు. సీతాలే రమేష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తు న్నామని మండలంలోని యువకులు పెద్దలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై రక్తదానం చేయాలని, మనం చేసేటువంటి రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుందని ఈ అవకాశాన్ని యువత సద్విని యోగం చేసుకొని ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఆయన వెంట ట్రెజరర్ మేకల గాలయ్య, జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్, సభ్యులు మేకల విట్టల్, ప్రభుదాస్, రషీద్, సంతోష్, సాయి కృష్ణ తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం కొత్తపల్లి, వల్లాభపూర్ గ్రామాలలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశా రు. ఈ సందర్భంగా లబ్దిదారుడు సీఎం రేవంత్ రెడ్డికి, ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, భరత్ కుమార్, విఠల్, పోశెట్టి, రాంబాబు, బాబి, చంద్రయ్యా, సందీప్, దయాకర్ రావు, గంగాధర్, మోహన్, సుధాకర్, ఉదయ్, నరేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి పేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**సూర్య,నాగిరెడ్డి పేట్**



సంస్కృతి, తెలంగాణ సాంప్రదా యాలకు ప్రతిరూపమైన సద్దుల బతుకమ్మ సంబరాలు సోమవారం మండలంలో ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు సాగిన బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా 9వ రోజు న సద్దుల బతుకమ్మ పండుగ ఉత్సవాలను నిర్వహిం చారు. మహిళలు తంగేడు, గునక, బంతి, గుమ్మడి రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆయా గ్రామాల లోని ప్రధాన కూడలీల వద్ద ఒక చోటకు బతుకమ్మలను చేర్చి మహిళలు, ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకొన్నారు. గ్రామ గ్రామాన మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ ఆట పాటలతో గ్రామాలు హోరెత్తిపోయాయి, మండలంలోని చిన్న ఆత్మకూరు గ్రామంలో స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి బతుకమ్మని ఎత్తుకొని బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయా గ్రామాలలోని చెరువులలోనూ, కుంటలలోనూ,పోచారం కాలువలోను బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు యువతులు

**- మాజీ వార్డ్ కౌన్సిలర్ తిరుపతి ఏర్పాటు చేసిన డీజే పాటలతో గంతులు వేసిన యువతులు, మహిళలు,**
**- చెరువుల వద్ద మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ... భక్తిశ్రద్ధలతో మహిళలలు, యువతులు పాటలు పాడుతూ ఆటలతో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎల్లారెడ్డి పట్టణంలో మహిళలు, యువతులు సోమవారం ఉదయాన్నే తలంటి స్నానాలు చేసి ముస్తాబై, పిండి వంటలు చేసి బతుకమ్మను తయారు చేయడం కొరకు గునుగ పువ్వు, తంగేడు, తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని అన్ని వార్డులలోని ప్రధాన వీధుల్లో మహిళలు, యువతులు బతుకమ్మ పాటలతో ఆటలతో అలరించారు.





స్థానిక సుమార్పేట్ బేస్ వద్ద రాజరాజేశ్వర ఆలయం ప్రాంగణంలో మాజీ కౌన్సిలర్ గాదె విజయలక్ష్మి తిరుపతి ఆధ్వర్యంలో డీజే ఏర్పాటు చేయగా మహిళలు యువతులు పిల్లలు డీజే పాటలతో కోలలు వేశారు మహిళలకు, యువతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టారు. చెరువుల వద్ద కుంటల వద్ద పిల్లలు మహిళలు దిగకుండా మున్సిపల్ సిబ్బందితో బతుకమ్మలను నిమజ్జనం కొరకు ఏర్పాటు చేశారు మహిళలు యువతులు కుటుంబ సభ్యులతో కలిసి చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జనం చేసి సద్దులను ఆరగించారు

**మండలంలో గంగమ్మ ఒడిలోకి తరలిన సద్దుల బతుకమ్మలు..**

ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగాయి. కళ్యాణి, వెల్మట్ల, తిమ్మారెడ్డి, అన్నాసాగర్, అజామాబాద్, బిక్కనూర్, శివ్వాపూర్, అడవిలింగాల్, లక్ష్మపూర్, రుద్రారం, జంగమయ్యపల్లి, తిమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, మల్కాపూర్, శివ్వానగర్, మాచాపూర్, మల్లయ్యపల్లి సాతెల్లి, సోమార్పేట్, మౌలాన్ ఖేడ్ తో పాటు మిగతా గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లోని కూడళ్లలో బతుకమ్మలను ఉంచి మహిళలు ఆడిపాడారు. అనంతరం గ్రామాల్లోని పొలిమేరలలో ఉన్న బతుకమ్మను నిమజ్జనం చేశారు. వాయినాలు పంచుకొని సల్లంగా చూడు ,బతుకమ్మ అంటూ ఇంటికి వెనుదిరిగారు. ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు

## పెద్ద బతుకమ్మ'తో తొమ్మిది రోజుల ఉత్సవాలకు వైభవోపేత ముగింపు

**సూర్య రాజంపేట**



మాచారెడ్డిమండల చుక్కాపూర్ కేంద్రం లో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు సాగిన బతుకమ్మ వేడుకల్లో చివరి రోజు అత్యంత ముఖ్యమైనదిగా 'పెద్ద బతుకమ్మ'గా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామం అంతటా పూలతో అలంకరించిన బతుకమ్మలను పెద్ద ఎత్తున పేర్చి, మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్నారు.మహిళలు బతుకమ్మ చుట్టూ వలయంగా చేరి సాంప్రదాయ గీతాలు పాడుతూ, నృత్యాలు చేస్తూ పండుగను ఘనంగా నిర్వహించారు. పూలతో చేసిన బతుకమ్మలు ఊరంతా ఆకర్షణీయంగా కనిపించగా, పండుగ వాతావరణం ప్రతి ఇంట్లో ఉత్సాహాన్ని నింపింది. చిన్నారులు, యువతులు, వృద్ధులు అందరూ కలసి ఉత్సవంలో భాగస్వాములు కావడంతో రాజంపేటలో ఉత్సవం మరింత సందడిగా మారింది.పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భోజనం చేశారు. అదేవిధంగా సాంస్కృతిక ప్రదర్శనలు, బతుకమ్మ పాటల పోటీలు కూడా నిర్వహించబడ్డాయి. సద్దుల బతుకమ్మ కారణంగా ఊరు అంతా రంగురంగుల పూలతో కళకళలాడింది.ప్రతి సంవత్సరం జరుగుతున్న ఈ పండుగ, తెలంగాణ సాంప్రదాయాలు, మహిళల ఐక్యతను ప్రతిబింబిస్తుందని స్థానికులు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో అందరి ఇళ్లలో ఆనందం, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షించారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

**సూర్యరాజంపేట**



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ మండలమంతా మారుమోగింది. సోమవారం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఉదయం నుంచే మండలంలోని వివిధ గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి పెద్ద సైజుల్లో ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. రాజంపేట ఆసుపత్రి డాక్టర్ విట్టం సిద్ధిరాములు కుటుంబ సభ్యులు పేర్చిన బతుకమ్మ పలువురుని ఆకట్టుకుంది.

## పంచాయతీ రాజ్ డి ఈ గిరిధర్ పదవి విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

**,సూర్య,నాగిరెడ్డిపేట్**



పంచాయతీ రాజ్ డి ఈ గిరిధర్ పదవి విరమణ సన్మాన మహోత్సవం సోమవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిర్వహించారు, కార్యక్రమానికి నాగిరెడ్డిపేట్ మండలం మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొని పంచాయతీ రాజ్ డిఈ.పదవి విరమణ పొందుతున్న గిరిని పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజి జడ్పిటిసి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..డి ఈ గిరిధర్ ,సేవలు మరువలేనివని కొనియాడారు. డి ఈ గిరిధర్ హయాంలో నాగిరెడ్డిపేట మండలంలోని గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో దూసుకెళ్లాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ధారబోయిన కృష్ణ,దేశబోయిన సాయిలు, రాజు,బిట్ల మురళి,చెట్టుకింద శ్రీనివాస్,వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు దేవి సింగ్, సంతోష్ గౌడ్,సొసైటీ డైరెక్టర్ కిషన్ నాయక్ మిషన్ భగీరథ ఏఈ.వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## బాల్కొండలో ఐపిపిబి ప్రారంభించిన నిజామాబాద్ ఐపిపిబి మేనేజర్

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ బ్రాంచ్ ని ప్రారంభించిన ఐపిపిబి నిజామాబాద్ మేనేజర్ కళ్యాణ్. ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆధ్వర్యంలో ఈ బ్రాంచ్ ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఇందులో తపాలా శాఖకు సంబంధించిన అన్ని సేవలు అందించడం జరుగుతుందన్నారు. మారుమూల ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో రావడానికి బ్రాంచులు ప్రారంభిస్తున్నామన్నారు. వీటి ఉద్దేశం ప్రజలకు అందుబాటులోకి తపాలా శాఖ కు సంబంధించిన బీమా సౌకర్యాలు, పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ఖాతాలు తెరపడం ఏటీఎంలు ఇవ్వడం, నగదు డిపాజిట్ చేయడం అన్ని సౌకర్యాలు ఉంటాయని ఆయన అన్నారు. ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంకు తో పాటు డిజిటల్ సేవా అని కూడా ప్రారంభించడం జరిగింది. ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ప్రజలకు వీటి ప్రాధాన్యత తెలుపుతూ ప్రజలకు అందుబాటులోకి తెచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీఓ గంగ మోహన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భరత్, డాక్టర్ రాజు, పాత్రికేయులు శివప్రసాద్, శంకర్, గోపి, మురళి,నార్ల రాజు, నర్సింగ్ రావు, మల్లేష్, శంషుద్దీన్, షాదుల్లా, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి

**సూర్య రెంజల్**



ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని రైతులు మహాజన సభలో తీర్మానం చేసినట్లు సొసైటీ చైర్మన్ శేషు గారి భూమారెడ్డి తెలిపారు. రెంజల్ మండలంలోని ధూపల్లి ప్రాథమిక సహకార సొసైటీ మహాజన సభను చైర్మన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తీర్మానాలను చేపట్టారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, డామేజ్ అయిన పంటను కూడా కొనుగోలు చేయాలని, రైతులకు బోనస్ అందేలా చూడాలని అన్నారు. ఎల్టి లోన్లను చేయాలని, ఎఫ్ పి ఓ లను సభ్యత్వాలు చేపట్టాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు రెండు కిలోలకు పైగా కటింగ్ రాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు ప్రతాప్, గంగాధర్, వరలక్ష్మి, కాశం సాయిలు, రాజు, మోహన్, కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయరెడ్డి, రైతులు బాబన్న, పోశెట్టి, సాయిలు, గంగారాం, గంగారెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, రాజు తదితరులు ఉన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గం పై ఉండాలి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య నిజాంసాగర్**



దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు జుక్కల్ నియోజకవర్గం పై ఉండాలని కోరుకున్నట్లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచ, తుంకి పల్లి, మహమ్మద్ నగర్ గ్రామాల్లోని దుర్గామాత మండపాల వద్ద దుర్గామాతకు ఆయన సోమవారం పూజలు చేశారు.పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారి చల్లని చూపు నియోజకవర్గంలోని ప్రజలందరి పై ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, సాయి పటేల్, మాజీ ఎంపీటీసీ నాగభూషణం గౌడ్, గున్కుల్ సొసైటీ వైస్ చైర్మన్ గొట్టం నర్సింలు,గంగి రమేష్, సాయ గౌడ్, యూత్ నాయకులు మల్లయ్య గారి ఆకాష్, సంతోష్ రాథోడ్,ఇఫ్థికార్, తోట రాజు, రామా గౌడ్, కాశీరాంలతోపాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**సూర్య వేల్పూరు**



మండల కేంద్రంలో సోమవారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముత్యం మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవ నిర్వహించడం జరుగుతున్నది అని తెలిపారు. డాక్టర్ హెడ్గావర్ ఆనాడు కొందరితో స్థాపించిన ఆర్ఎస్ఎస్ నేడు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.ఆనంద్ కుమార్

**సూర్య ఇందూర్**



.అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.ఆనంద్ కుమార్.ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 పోస్టులలో జిల్లాకు చెందిన ఆనంద్ ఎంపికయ్యారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా శనివారం నియామక పత్రం అందుకున్నారు.కలెక్టరేట్ సముదాయంలో ఉన్న ఆడిట్ కార్యాలయంలో సోమవారం జిల్లా అధికారి విజయ్ కుమార్ కు నియామక పత్రం అందజేశారు.పదేళ్లుగా ఖాళీ ఉన్న అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ పోస్ట్ ఆనంద్ కుమార్ రాకతో భర్తీ అయినట్లయింది. గ్రూప్ 1 అధికారిగా విధుల్లో చేరడంతో గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు అమృత్ కుమార్,దండు స్వామి, రమణ రెడ్డి,రంగ రత్నం, అరుణాచలం, ఎడిఈ అశోక్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ 1 అధికారి సతీమణి తేజస్విని, తల్లి దండ్రులు కరుణ,ఆనంద్, సన్నిహితులు నాయుడు రాజు,అందె నవీన్ కుమార్,దేవ శ్రావణి పాల్గొన్నారు.

# రెండు దఫాలుగా ఎంపీటీసీ జడ్పీటిసి మూడు దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు

**- వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,వీఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు.బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం, డబ్బు లేదా బహుమతుల తదితర కార్యక్రమాలు ద్వారా ఓటర్లను






ప్రలోభ పెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం మరియు ఐటీ ఆధారిత పర్యవేక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపిడిఓలకు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో 2 పేజ్ లలో జడ్పిటిసి, ఎంపిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పిఓ, ఓపిఓ, ఆర్ఓ మరియు ఏఆర్ఓ లకు మొదటి విడత శిక్షణ ఇవ్వడం జరిగిందని, జిల్లాస్థాయి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలను ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించామని, MCC నిబంధనలు ఉల్లంఘన కలుగకుండా ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, జిల్లాలో అవసరమైన బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని జిల్లాలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరగకుండా ప్రణాళిక బద్ధంగా జెడ్పిటిసి ఎంపిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను జిల్లాలో సాఫీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ & జెడ్పి సిఇఓ చందర్ నాయక్ , జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా రవాణా అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు మరియు సంబంధిత ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో తక్షణమే జిల్లాలో (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయడానికి నోడల్ అధికారులు పటిష్టంగా అమలుకు పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గోడలపై రాజకీయ వ్రాతలు, ఫ్లెక్సీలు వంటివి తొలగించాలని నియమావళి ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పదవీ విరమణ పొందిన పంచాయతీ రాజ్ (డి ఈ) గిరిధర్ కు సన్మానం

**- శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేసిన జిల్లా (పి ఆర్) ఎస్ ఈ భవిత్ కుమార్, (ఈ ఈ) దుర్గాప్రసాద్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని పంచాయతీరాజ్ శాఖ ఈ ఈ విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న పంచాయతీ రాజ్ ఈఈ గిరి ని సోమవారం ఎల్లారెడ్డి వి కె వి ఫంక్షన్ హాల్ లో కామారెడ్డి పంచాయతీ రాజ్ ఎస్ ఈ. భవిత్ కుమార్ , ఈ ఈ దుర్గాప్రసాద్ లు పూలమాలలు,వేసి శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. పంచాయతీ రాజ్ యస్ ఈ గిరిధర్ క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి




అందరి మన్ననలను పొందారనిన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, కుటుంబసభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డి రోడ్లు భవనాల శాఖ డి ఈ నారాయణ, ఎండిఓ అతి నారాపు ప్రకాష్ , ఏఈలు పిచ్చయ్య, సందీప్, కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ , శిశు సంక్షేమ శాఖ అధికారులు, నాయకులు మాజీ జడ్పిటిసిలు ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, ఉషా గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. వెంకట్రాం రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కురుమ పాపయ్య, సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, కురుమ సాయి బాబా, తోపాటు ఆయా కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల నగారా మోగినట్టేనా?

**సూర్య కామారెడ్డి టౌన్**

స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ పై సందీగదంలో ఎలక్షన్లు ,ఈ కారణంతో కోర్టులో పిటిషన్ వేయడంతో స్థానిక ఎన్నికలలో నిలబడే నాయకుల్లో పార్టీ కార్యకర్తల్లో గందరగోళం ఏర్పడ్డది, దీనికి తోడు కోర్టు అక్టోబర్ 8న ఈ అంశానికి తేదీని నిర్ణయించడం సోమవారం రోజున ప్రభుత్వం హడావిడిగా అక్టోబర్ 9 ఎలక్షన్ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తామని ,స్థానిక రిజర్వేషన్ల గెజిటెడ్ ,ఎలక్షన్ల కోడ్ ,అంటూ ప్రజల్లో గందరగోళం ఏర్పడింది, దీంతో స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థులో దసరాకు ఖర్చులు పెట్టడమా పెట్టకపోవడం అని ఆలోచిస్తున్నారు.

## దేవునిపల్లిలో పెద్ద బతుకమ్మ సంబరాలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో చూడముచ్చటగా ఆడపడుచులు అందరూ ఏకమై దేవాలయం ఆవరణలో మల్లన్న గుడి వద్ద పెద్ద మొత్తంలో ప్రజలంతా బతుకమ్మలు పేర్చి గౌరమ్మను తీసుకువచ్చి కూడలిలో పెట్టి ఆటపాటలతో వాడి మల్లీ రావమ్మా బతుకమ్మ మా ఇంటికి గౌరమ్మ అంటూ సాగనంపారు.

## పౌరసరఫరాల కమిషనర్ కు శుభాకాంక్షలు

**సూర్య బాన్సువాడ.**



తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్గా స్టీఫెన్ రవీంద్ర బాధ్యతల స్వీకారం సందర్భంగారా రైస్ మిల్లర్స్ సంఘం మర్యాద పూర్వక భేటీ అయ్యి శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షులు గణపతి రెడ్డి ,వివిధ జిల్లాల రైస్ మిల్లర్స్ ప్రతినిధులతో కలిసి కమిషనర్ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు కమ్మ సత్యనారా యణ ఇతర జిల్లా ప్రతినిధులు కూడా కమిషనర్ ని కలుసుకొని అభినందనలు తెలియ జేశారు. రాష్ట్రంలో పౌరసరఫరా ల వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు మిల్లర్ల తరపున పలు సూచనలు,అభి ప్రాయాలు కమిషనర్కి సమర్పించారు. కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మిల్లర్ల ప్రతినిధులతో స్నేహ పూర్వకంగా మాట్లాడి, రాబోయే రోజుల్లో ప్రభుత్వ-మిల్లర్ల సమన్వయంతో పౌరసరఫరాల రంగం అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారనీ తెలిపారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

**సూర్యరాజంపేట**



రాజంపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు నిలయంగా ఎన్నో సంవత్సరాల నుండి ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం మన సంప్రదాయంగా వస్తుందని, తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా రంగురంగుల పూలతో అలంకరించుకోవడంలో ప్రతి ఆడపడుచు ముందుంటారు. మహిళలకు ఇష్టమైన పండుగ అంటే బతుకమ్మ పండుగ అని అందంగా బతుకమ్మను తీరొక్క పూలతో అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ వలయంగా తిరుగుతూ చప్పట్లతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ ముందుకు సాగుతారు. అనంతరం స్థానిక దేవుని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి సద్దులను ఆరగించారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకుంటూ బతుకమ్మలను నిమజ్జనం చేశారు

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య- నవీపేట్**



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే సద్దుల బతుకమ్మ వేడుకలను నాళేశ్వర్ గ్రామంలో సోమవారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలతో ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. తంగేడు, టేకు, బంతి, చామంతి, గునుగు తీరొక్క పూలతో ఇంటి ముందర బతుకమ్మలను పేర్చిన మహిళలు పూజలు నిర్వహించి గ్రామ ముఖ్య కూడలి వద్ద ఆటపాటలతో ఆడి, పాడి నృత్యాలతో ఆకట్టుకున్నారు. మహిళలు ఒకరికొకరు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం గ్రామంలో గల కోడి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబరాలు నేటితో ముగిశాయి. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ. సహజ సిద్ధమైన ప్రకృతి అందాలను, పూల సౌందర్యాన్ని, స్త్రీ శక్తి స్ఫూర్తిని కలగలిపిన పండగే బతకమ్మ పండగని. తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి అద్దం పట్టే బతకమ్మ పండగ సంబరాలను తెలంగాణ మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలం వల్లాభపూర్,చిక్లీ గ్రామాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు.ఆట పాటలతో మహిళలు,చిన్నారులు ఉల్లాసంగా గడిపారు.



# బస్వాపురం లక్ష్మీనర్సయ్య కి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్ష పదవి

**సూర్య ఇందూర్:**

హైదరాబాదులో ఉత్సాహభరితంగా ప్రమాణ స్వీకారం.తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఓ విశిష్ట కార్యక్రమంలో బస్వాపురం లక్ష్మీనర్సయ్య బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది రైతులు, కార్యకర్తల సమక్షంలో వేడుక ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు , నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ రాష్ట్ర నాయకత్వం, కిసాన్ మోర్చా నాయకులు, రాష్ట్ర పదాధికారులు, మరియు పలువురు ఎమ్మెల్సీలు ు అంజి రెడ్డి, మల్కా కొమురయ్య, కొండా విశ్వేశ్వర రెడ్డి తదితరులు హాజరయ్యారు.బస్వాపురం లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ.. దేశంలో రైతుల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. 2013–14తో పోలిస్తే వ్యవసాయ బడ్జెట్ ఐదు రెట్లు పెరిగిందని, PM-KISAN పథకం ద్వారా రూ. 3.7 లక్షల కోట్లు, ఫసల్ భీమా యోజన ద్వారా రూ. 1.75 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతులకు లబ్ధి చేకూరిందని వివరించారు. ట్రాక్టర్లు, యంత్రాలపై GST తగ్గింపుతో రైతులపై ఆర్థిక భారం తగ్గిందని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూరియా



సరఫరా, విద్యుత్ పంపిణీ వంటి అంశాల్లో పూర్తిగా విఫలమవుతోందని విమర్శించారు. ఇటీవల వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులను పట్టించుకోని తీరును ప్రస్తావిస్తూ, కిసాన్ మోర్చా తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్య మాలు కొనసాగుతాయని చెప్పారు.ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. బస్వాపురం లక్ష్మీనర్సయ్య వంటి నిబద్ధత గల నాయకుడు బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని అన్నారు. ఆయన స్పందన వేగం, పట్టు, కార్యాచరణలో స్థిరత ఉన్న నేతగా కిసాన్ మోర్చాను రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం పట్ల బీజేపీ కమిట్మెంట్ స్పష్టమని తెలిపారు. బస్వాపురం లక్ష్మీనర్సయ్య వంటి అనుభవం కలిగిన నాయకుడికి బాధ్యతలు అప్పగించడంతో, పార్టీ వ్యవసాయ రంగంలో మరింత శక్తివంతంగా ముందుకెళ్తుందన్నారు.ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి , ఎంఎల్సీలు అంజి రెడ్డి, మల్కా కొమురయ్య, కూడా ఈ వేడుకకు హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ... రైతులకు మార్గనిర్దేశం చేసే నాయకుడు బస్వాపురం లక్ష్మీనర్సయ్య అని, ఆయనకు రాష్ట్ర అధ్యక్ష పదవి లభించడం కిసాన్ మోర్చా శక్తిని పెంపొందించే అవకాశం అని అభిప్రాయపడ్డారు. ఈ నియామకం బీజేపీలో రైతుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పదాధికారులు మరియు కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ, బస్వాపురం లక్ష్మీనర్సయ్య నేతృత్వంలో రైతుల సమస్యలను సమర్థంగా పరిష్కరించేందుకు పార్టీ మరింత చురుకుగా పనిచేస్తుందని అన్నారు. రైతాంగ సమస్యలపై ఆయన తీసుకునే ధీశక్తి, నిబద్ధతతో కిసాన్ మోర్చా కార్యాచరణ రాష్ట్రవ్యాప్తంగా ప్రబలంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు, పార్టీ కార్యకర్తలు హాజరై, బస్వాపురం లక్ష్మీనర్సయ్య కు మద్దతు తెలుపుతూ బీజేపీకి తనతోడుగా నిలిచారు. ఇది కిసాన్ మోర్చా దిశగా రాష్ట్రంలో కొత్త అధ్యాయానికి ఆరంభంగా నిలిచిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండారి నరేందర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామారెడ్డి పట్టణం లింగాపూర్ గ్రామానికి చెందిన బండారి నరేందర్ రెడ్డి రెండవ సారి నియామకం కావడం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఏర్పాటు చేసిన నూతన బీజేపీ జిల్లా పదాధికారుల కమిటీలో నరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా చోటు దక్కింది. విద్యార్థి దశ నుండి జాతీయవాద ఉద్యమాలలో పాల్గొంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న నరేందర్ రెడ్డి MCOM, MSW చదివి విద్యార్థి దశలో %బాదీఎూ% కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యక్ష్యుడిగా, కామారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి గా, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కో కన్వీనర్, కన్వీనర్ గా పని చేసి ABVP రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా, సీతాఫల్ మండి భాగ్ కన్వీనర్ గా, పాతబస్తీ జోనల్ ఇంచార్జి గా పని చేసి అనంతరం BMS ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా పని చేసి, BJYM కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేసి గత బీజేపీ జిల్లా కార్యవర్గంలో జిల్లా ప్రధాన



కార్యదర్శి గా పని చేయటం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యత ఇచ్చినందుకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు గారికి ధన్యవాదాలు తెలిపారు. తనకి సాధ్యమైనంత వరకు భారతీయ జనతా పార్టీ ఉన్నతికి పాల్పడుతూ జాతీయవాద సిద్ధాంతాన్ని విస్తృతం చేయటానికి తగిన సమయం ఇస్తానని అన్నారు.

## అట్టహాసంగా నునుగొండ శ్యామల మెమోరియల్ 35వ అంతర్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలు

**సూర్య ఇందూర్**

ముప్కాల్ మండల్ లోని భూదేవ్ ఇండోర్ స్టేడియంలో 4 రోజుల పాటు 25 సెప్టెంబర్ నుండి 28 సెప్టెంబర్ వరకు జరిగే నునుగొండ శ్యామల మెమోరియల్ 35వ అంతర్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలకు నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించడం జరిగిందని జిల్లా సంఘ అధ్యక్షులు ఏ. లింగయ్య , ప్రధాన కార్యదర్శి కె గంగాధర్ రెడ్డి తెలిపారు . ముగింపు కార్యక్రమానికి ప్రముఖమైన అతిథులు అన్వేష్ రెడ్డి , పల్లె గంగారెడ్డి , ముత్యాల సునీల్ కుమార్, మల్లికార్జున్ రెడ్డి , రాష్ట్ర కబడ్డీ



అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశం, ప్రధాన కార్యదర్శి యం.మహేందర్ రెడ్డి , రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నన్ , భూదేవ్ ఇండోర్ స్టేడియం చైర్మన్ నునుగొండ అంజయ్య, ముస్కు భూమేశ్వర్, మోతె గంగారెడ్డి, ముస్కు మోహన్ , పాల్గొన్నారు, విద్యార్థుల క్రీడనైపుణ్యం వెలికితీయడానికి ఇది ఒక మంచి వేదిక అని చెప్పడం జరిగింది , అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ వేదిక కులాలకు మతాలకు రాజకీయాలకు అతీతం గా నిర్వహించడం చాలా హర్షణీయం అని చెప్పారు, ఈ పోటీల్లో బాలుర విభాగం లో ప్రథమ స్థానం హైదరాబాద్ – 2 ద్వితీయ స్థానం మేడ్చల్ తృతీయ స్థానంలో వికారాబాద్ మరియు అలాగే బాలికల విభాగం లో ప్రథమ స్థానం భద్రాద్రి కొత్తగూడెం ద్వితీయ స్థానం నల్గొండ , తృతీయ స్థానంలో నిజామాబాద్ మరియు రంగారెడ్డి జట్లు విజయం సాధించాయి అని ఆర్గనైజింగ్ సెక్రటరీ జే.రాజకుమార్ తెలిపారు. విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు , సీనియర్ క్రీడాకారులు, పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలం కొత్తపల్లి, వల్లభాపూర్ గ్రామాలలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశా రు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు సీఎం రేవంత్ రెడ్డికి,ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,భరత్ కుమార్, విఠల్, పోశెట్టి, రాంబాబు, బాబి, చంద్రయ్యా, సందీప్, దయాకర్ రావు, గంగాధర్,మోహన్,సుధాకర్, ఉదయ్, నరేష్, గంగాధర్,పాల్గొన్నారు.

## దుర్గాదేవి మండపల వద్ద కుంకుమ పూజ అన్నప్రసాద కార్యక్రమాలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని అలాగే పోచంపల్లి పడగల్ తదితర గ్రామాల లోని దుర్గాదేవి మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహి ంచారు. వేల్పూర్ బీసీ కాలనీలో, పడగల్ లో ఆరే క్షత్రియ మహిళా యూత్ ఆధ్వర్యంలో, పోచంపల్లి గ్రామంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమాలు చేశారు. అమ్మవారిని ప్రతిష్ఠ చేసి ఈరోజు ఎనిమిది రోజులు రావడంతో దుర్గాదేవిని ఎనిమిదవ రూపమైన మహా గౌరీమాతను రూపాంతరంగా పూజలను చేస్తారు.

## హార్వెస్టర్ యజమానులకు రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని హార్వెస్టర్ యజమానులకు సోమవారం రోజున జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయం నందు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రవాణా శాఖ అధికారి కే శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్లో వరి కోతలు ప్రారంభమవు తున్నం దున హార్వెస్టర్ యజమానులు వ్యవసాయ శాఖ అధికారాలు సూచించిన ప్రాధాన్యత క్రమంలో వరి కోతలు చేపట్టాలని హార్వెస్టర్లు నిర్దేశిత ఆర్పీ యంలో ఉంచి పొల్లు రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు మోటార్ వాహన తనిఖీ అధికారులు సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు రవాణా శాఖ పోలీసులు హెూంగార్డ్స్ హార్వెస్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**

బతుకమ్మ సంబరాలలో భాగంగా సోమవారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నిర్వహించిన సద్దు ల బతుకమ్మ ఉత్సవాలు మద్ది చంద్రకాంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మను ఎత్తుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ ఉత్స వాలను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, ఈ సం దర్భంగా జిల్లా ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆయన సతీమణి రామేశ్వర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మద్ది శ్యామల, కుమారుడు రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు

## గౌరమ్మ దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**సూర్య- బిక్కనూర్**

గౌరమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి చెప్పారు. సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా ఉత్సవాలలో తక్కల్ల పరివార సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు వివిధ రకాల పూలతో తయారుచేసిన బతుకమ్మలను ఒకచోట చేర్చి మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి, మహిళలు వాయినాలు పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బిక్కనూరులో ఘనంగా పెద్ద బతుకమ్మ ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**

బతుకమ్మ సంబరాలలో భాగంగా చివరి రోజు సోమవారం సద్దుల బతుకమ్మ ఉత్సవాలు మండల కేంద్రంలో ఘన ంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పూలను కొనుగోలు చేసి రంగులను అద్ది బతుకమ్మలను అందంగా ముస్తాబు చేశారు. మహిళలు ఒకరికి పోటీగా మరొకరు బతుకమ్మలను తయారుచేసి ఎవరికి వారు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాదాలను పంచి పెట్టారు. బతుకమ్మల నిమజ్జనం కోసం చెరువుల ప్రాంతాలలో గ్రామపంచాయతీ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో మహిళలు సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

## జెట్ ఇన్ఫోసిస్ అవార్డు పొందిన సైన్స్ ఉపాధ్యాయుడు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తమ్మల రాజు జెట్ ఇన్ఫోసిస్ అవార్డును ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ సభ్యులు మాట్లాడు తూ ఉపాధ్యాయుడు తమ్మల రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ పట్ల అవగా హన కల్పిస్తూ, ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దినందుకు జాతీయ స్థాయిలో అవార్డుతో పాటు నగదును అందజేసినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు తమ్మల రాజు మాట్లాడుతూ తోటి ఉపాధ్యా యుల సహకారంతో, విద్యార్థుల కృషితో తనకు అవార్డు రావడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఆంటోనీ, ప్రతినిధులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత

**సూర్య వేల్పూర్**

కోరుట్ల పట్టణం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని వేల్పూర్ ఎక్స్ రోడ్ వద్ద పట్టుకున్నట్లు వేల్పూర్ ఎస్సై సంజీవ్ తెలిపారు. ఇసుక తరలిస్తున్న లారీకి ఎలాంటి అనుమతులు లేవని అన్నారు. లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.